
నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 19 అక్టోబర్ 2024 | పేజీలు 8

# సకాలంలో పన్నులు చెల్లించండి

### నగరాభివృద్ధికి తోడ్పడండి : కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని భవన యజమానులు కొందరు కార్పొరేషన్‌కు చెల్లించవలసిన ఆస్తి, కుళాయి, డ్రైనేజీ, ఇతర పన్నులు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహకరిస్తున్నారని.. వారికి కమిషనర్ సూర్యతేజ అభినందనలు తెలియజేశారు. మరికొంత మంది భవన యజమానులు కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన పన్ను బకాయిలు అధిక శాతంలో ఉన్నాయని, కావున అట్టి భవన యజమానులు వారి భవనాలకు సంబంధించి ఆస్తి, కుళాయి, డ్రైనేజీ, ఇతర పన్నుల బకాయిలను వెంటనే చెల్లించాల్సిందిగా కమిషనర్ ప్రజలను కోరారు. అదేవిధంగా సకాలంలో బకాయిలు చెల్లించని భవన యజమానులకు సంబంధిత కుళాయి, డ్రైనేజీ, విద్యుత్ కనెక్షన్లు వంటి అత్యవసర సేవలను నిర్మూలన చేస్తామని భవన యజమానులకు కమిషనర్ తెలియజేశారు.

సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా..

# పోలీస్ వెల్ఫేర్ డే : ఎస్పీ



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోలీస్ వెల్ఫేర్ డేను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన వెల్ఫేర్ డే కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న 19 మంది (టాన్స్‌ఫర్స్ రిక్వెస్టు, మెడికల్ సమస్యలు, డిజర్షన్, సస్పెన్షన్ నుండి విధులకు) సంబంధించి వివరాలు సేకరించారు. సమస్యలను కూలంకుషంగా విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతానని సిబ్బందికి భరోసా ఇచ్చారు. ఫిర్యాదులపై సంబంధిత జిల్లా పోలీస్ కార్యాలయ (డీపీఓ) అధికారులతో ఎస్పీ మాట్లాడి, సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని ఆదేశించారు. సిబ్బంది యొక్క సంక్షేమంలో భాగంగా ప్రతి శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను తనకు నిర్భయంగా తెలియజేయాలన్నారు.

# పడకేసిన పారిశుధ్యం

### చెత్త వ్యర్థాలతో కలుషితమవుతున్న రాపూరు పట్టణం
### పట్టించుకోని ప్రభుత్వ అధికారులు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు పట్టణ సైడ్ కాలువల్లో వర్షానికి నీరు నిండిపోయి రోడ్లపైకి పొంగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. పట్టణంలో శ్రీనివాస సినిమా హాల్ సెంటర్, వినాయక గుడి సెంటర్, పాత బస్టాండ్ సెంటర్, పట్టణంలోని అరుంధతివాడ వెళ్లే దారిలో గ్రామ పంచాయతీ నిర్మించిన చెత్త కుండీలలో చెత్త నిండిపోయి రోడ్డు మీద పడి కుళ్లిన వాసనతో దుర్గంధం వెదజల్లుతున్నా.. సంబధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల పట్టణ ప్రజలకు ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. దీంతో ప్రజలకు అంటువ్యాధులు, విషజ్వరాలు సంక్రమించే అవకాశం ఎక్కువగా ఉన్నందున దీనిపై మండల అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# రెస్ట్‌లో.. ఫారెస్ట్!



"యదేచ్ఛగా అటవీ భూముల ఆక్రమణ
నిద్రమత్తులో అటవీ అధికారులు"

జేసీబీతో మొక్కలు తొలగించి దుక్కి దున్నిన దృశ్యం

**రాపూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని జోరెపల్లి గ్రామంలో అటవీ భూములను యదేచ్ఛగా ఆక్రమించుకుంటున్నారు. జేసీబీలతో మొక్కలు తొలగించి ట్రాక్టర్లతో దుక్కి దున్నుతున్నా.. అటవీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంలో మతలబు ఏమిటో ? అని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. గ్రామం నుండి కూతవేటు దూరంలో జోరెపల్లి నుండి అక్కమాంబపురం వెళ్ళే రహదారి పక్కనే గత నెల రోజుల నుండి ఈ తతంగమంతా జరుగుతున్నా.. అటవీ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. అలాగే అరుంధతీయవాడ మీదుగా తోటలోకి వెళ్ళే దారి పొడవునా సుమారు 30 ఎకరాల అటవీ భూమి ఆక్రమణకు గురైనా.. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చూస్తే.. మామూళ్లు ఏమైనా అందాయా.. అని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి అన్యాక్రాంతమైన అటవీ భూములను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎల్‌టీపీలు ప్లానింగ్‌లో నిబంధనలు

# తప్పనిసరిగా పాటించాలి

నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ



వివరాలు 2లో

## నడికుడి శ్రీకాళహస్తి రైల్వేలైను భూసేకరణ పనులు పరిశీలించిన కలెక్టర్



2లో

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

## ఆనంతో పర్వతరెడ్డి భేటి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ ఆనం విజయ కుమార్‌రెడ్డిని వారి నివాసంలో ఎమ్మెల్సీ, నెల్లూరు సిటీ నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ పర్వత్‌రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వారు పలు అంశాలపై చర్చించుకున్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో వ్యర్ధాలు వేస్తే జరిమానాలు విధించండి

## కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులను మరింత మెరుగ్గా నిర్వహించే క్రమంలో బహిరంగ ప్రదేశాల్లో వ్యర్ధాలు వేసేవారిని గుర్తించి జరిమానాలు విధించాలని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో పారిశుద్ధ్య విభాగంతో సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కమర్షియల్ ప్రాంతాల్లోని కార్యదర్శులు వ్యర్ధాలను రోడ్లపై వేస్తున్న వారిని గుర్తించి ఎక్కువ సంఖ్యలో జరిమానాలు వసూలు చేయాలని తెలియజేశారు. ప్రజల్లో నిర్లక్ష్య ధోరణి వదిలేంత వరకు క్రమం తప్పకుండా జరిమానాలను విధిస్తూనే ఉండాలని సూచించారు. అదేవిధంగా శానిటేషన్ కార్యదర్శులంతా ప్రతిరోజూ ఫీల్డ్ విజిట్ చేయాలని, పారిశుద్ధ్య సమస్యలను గుర్తించి కమాండ్ కంట్రోల్ కేంద్రానికి తెలియజేయాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రతిరోజూ మొబైల్ ఆధారిత హాజరు వేయించాలని, విధి నిర్వహణలో రక్షణా ఉపకరణాలు తప్పనిసరిగా వినియోగించేలా పర్యవేక్షించలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల్లో నిర్లక్ష్యంగా ఉన్నట్లు తమ దృష్టికి వస్తే సంబంధిత డివిజన్లలోని కార్యదర్శులు, సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. అన్ని డ్రైను కాలువల్లో పూడికతీత పనులను, సిల్ట్ తొలగింపు పనులను ప్రతిరోజూ క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. పరిసరాల పరిశుభ్రత కోసం నగర పాలక సంస్థలో అందుబాటులో ఉన్న అన్ని వాహనాలు, యంత్రాలకు మరమ్మతులు చేసి పూర్తిస్థాయిలో వినియోగించుకుని చక్కటి ప్రణాళికతో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రచార పోస్టర్లు, భవన నిర్మాణ వ్యర్ధాలను రోడ్లపై తొలగించేందుకు అవసరమైన ఇతర విభాగాల కార్యదర్శులను కూడా సమన్వయం చేసుకుంటూ డివిజన్ల వారీగా మార్పు తీసుకురావాలని కమిషనర్ ఆదేశించారు. పరిశుభ్రంగా ఉంచుకోని ఖాళీ ప్లాట్ల యజమానులను గుర్తించి నోటీసులు జారీ చేసి, ప్లాట్లను శుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణకు అధునాతన మానవ రహిత వాహనాలు, యంత్రాలు కూడా నగర పాలక సంస్థలో అందుబాటులో ఉన్నాయని వాటి సేవలను అవసరమైన అన్ని ప్రాంతాల్లో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్ధాల నియంత్రణకు డ్రైను కాలువల్లో అక్కడక్కడా జల్లెడ ఏర్పాటును చేయాలని, ఏ ప్రాంతాల్లో అలాంటి ఏర్పాట్లు అవసరమున్నాయో వివరాలను తెలియజేయాలని కమిషనర్ కోరారు.

సమావేశంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖా ధికారి డాక్టర్ చైతన్య, డీఈ సాయిరాం, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


# నడికుడి శ్రీకాళహస్తి రైల్వేలైను భూసేకరణ పనులు పరిశీలించిన కలెక్టర్



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోనే అంకుపల్లి, చేజర్ల మండలం పెరుమళ్ళపాడు, ఆత్మకూరు మండలం అప్పారావుపాలెం గ్రామాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించి రైల్వేలైనుకు సంబంధించి అవార్డు అయిన భూ యజమానులు, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అంకుపల్లి గ్రామ రైతులు తమ గోడును కలెక్టర్‌కు వివరిస్తూ.. భూములను అవార్డు చేసే సమయంలో రెండు పంటలు పండే సారవంతమైన భూములకు అది తక్కువ ధర నిర్ణయించినందున తాము తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న మామిడి చెట్లకు నిమ్మ తోటలకు కనీస ధర చెల్లించడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తమ గ్రామానికి ఆనుకొని ఉన్న వామిడపర్తి గ్రామ రైతులకు చెల్లించిన ధరను తమకు కూడా వర్తించే విధంగా చూడాలని కోరారు. చేజర్ల మండలం పెరుమళ్ళపాడు గ్రామ రైతులు మాట్లాడుతూ.. చిన్న చిన్న కమతాలు ఉన్న రైతులు అనేక మంది ఉన్నామని, వారందరికీ మేలు చేకూర్చే విధంగా నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ఆత్మకూరు మండలం అప్పారావుపాలెం గ్రామ రైతులు మాట్లాడుతూ.. కేవలం ఒక కిలోమీటర్ పరిధిలో పిల్లర్లు వేసి రైల్వే లైను నిర్మిస్తే తమ గ్రామంతో పాటు పరిసర నాలుగు గ్రామాల ప్రజలకు వరదల సమయంలో మునిగి పోకుండా ఉంటాయన్నారు. అదే విధంగా మాగాణి భూములను మెట్ట భూములుగా రికార్డుల్లో చూపినందున, నష్టపరిహారం అందుకునే సమయంలో తాము తీవ్రంగా నష్టపోతామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైను భూసేకరణలో రైతులకు చెల్లింపులు చేయడానికి గల ఇబ్బందులను నేరుగా వారి నోటి నుండి తెలుసుకునేందుకు వచ్చామన్నారు. వారి అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అదేవిధంగా భూముల టైటిల్ విషయమై తగాదాలు ఉన్న కేసుల్లో అథారిటీ నిర్ణయించిన మేరకు చెల్లింపులు జరుగుతాయన్నారు. అలాగే రిజిస్ట్రేషన్ సమయంలో భూముల ధరలు తక్కువగా చూపడంతో నష్టపరిహారం కూడా తక్కువగా అందే అవకాశం ఉంటుందన్నారు. రైతులు వెల్లడించిన అన్ని వివరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి రైతులు నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు, ఆత్మకూరు ఆర్డీఓలు అనూష, పావని, తహసిల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

# ఎల్‌టీపీలు ప్లానింగ్‌లో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

## కమిషనర్ సూర్యతేజ




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలో నూతన భవన నిర్మాణాలకు లైసెన్సుడ్ టెక్నికల్ పర్సన్ (ఎల్‌టీపీ) కార్పొరేషన్ భవన అనుమతుల కోసం పొందపరచాల్సిన పత్రాలన్నీ తప్పనిసరిగా సమర్పించి తద్వారా కార్పొరేషన్ వారి అనుమతి పొందిన పిమ్మట భవన నిర్మాణం మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని, తదుపరి నగరపాలక సంస్థ అనుమతుల ప్రకారం నిర్మాణం జరిగేలా పర్యవేక్షించాలని, అలా కార్పొరేషన్ వారి ఉత్తర్వులు ఉల్లంఘించిన నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ సూర్యతేజ స్పష్టం చేశారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో టౌన్ ప్లానింగ్ ఎల్‌టీపీలతో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్ నుంచి భవన నిర్మాణ అనుమతులు పొందిన భవన యజమానులు నిబంధనలకు లోబడి నిర్మాణాలు చేపట్టేలా, వర్షపు నీరు భూమిలో ఇంకేలా ఇంకుడుగుంట తప్పనిసరిగా ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని, అనుమతి పొందిన భవన నిర్మాణానికి సంబంధించి సెట్ బ్యాక్స్ అనుమతి ప్రకారం ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు. అదేవిధంగా అక్రమ నిర్మాణాలు జరగకుండా, రోడ్లను అక్రమిస్తూ మెట్ల, ర్యాంపులు నిర్మాణం జరగకుండా, వర్షపు నీరు డ్రైను కాలువల ద్వారా సాఫీగా ప్రవహించుటకు వీలుగా రూపొందించి, నిర్మాణాలను పరిశీలించాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన నిర్మాణాలను అన్ని భవన సముదాయాల్లో ప్రణాళికాబద్ధంగా జరిగేలా జాగ్రత్తలు వహించాలని కమిషనర్ ఆదేశించారు. నూతన భవనాల నిర్మాణాల అనుమతులకు దరఖాస్తు చేసే సమయంలోనే ఎలాంటి ఉల్లంఘనలు లేకుండా సరి చూసుకోవాలని, నిబంధనలు అతిక్రమించిన నిర్మాణాలను పరిశీలించి తప్పనిసరిగా ఆక్రమణలను తొలగించేందుకు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఇదివరకే ఆదేశించామని కమిష నర్ స్పష్టం చేశారు. సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు వేణు, దశయ్య, నుడా పీఓ సుబ్బారావు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన మహిళ ఆత్మహత్యపై డీఎస్పీ విచారణ




**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు మద్దెల మడుగులో ఇటీవల భర్త నిర్బంధంతో ఆత్మహత్యకు పాల్పడిన గిరిజన మహిళ చెంచులక్ష్మి కేసు విచారణ నిమిత్తం ఆత్మకూరు డీఎస్పీ వేణు గోపాల్ రాపూరు పోలీస్ స్టేషన్‌కు శుక్రవారం విచ్చేశారు. కేసుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్టేషన్లో అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సబ్ ఇన్‌స్పెక్టర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లకు సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్, మాదక ద్రవ్యాలను అరికట్టడం, పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకట రాజేష్, సిఐ విజయ్ కృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## 12 చెరువుల మరమత్తులకు ప్రతిపాదనలు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని 12 చెరువుల మరమత్తులకు 90 లక్షలతో ప్రతిపాదనలు పంపినట్లు వింజమూరు సెక్షన 1, 2 ఏఈలు మహేంద్ర, శ్రీనివాసులు తెలిపారు. 1వ సెక్షన్ పరిధిలో ప.కీస్తిపురం చంద్రపడియ, రామలింగారెడ్డి తదితర చెరువులు 2వ సెక్షన్ పరిధిలో చాకలికొండ, బత్తినవారిపల్లి, ఊటుకూరు చెరువులు ఉన్నాయన్నారు. కట్టలు బలహీనంగా ఉన్న చెరువుల కట్టల పటిష్ఠత, తూముల మరమత్తులు వంటి పనులకు ప్రతిపాదనలు పంపామన్నారు. భారీ వర్షాలు వస్తే నష్టం జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేందుకు తగిన ఏర్పాట్లు ఉంటాయన్నారు.

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్ఆర్ సర్కిల్ వద్ద ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రమాదాలు జరిగిన సమయంలో హెల్మెట్ ధరించడంవల్ల ప్రాణప్రాయస్థితి నుంచి బయటపడవచ్చన్నారు. కావున ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. హెల్మెట్ ధరించకుండా జరిమానా తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సిమెంటు రోడ్ల పనులు ప్రారంభం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఊటుకూరు పంచాయతీ పరిధిలోని జువ్విగుంటపాలెంలో సిమెంటు రోడ్డు పనులు శుక్రవారం స్థానిక నాయకులు ప్రారంభించారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 237 మీటర్ల సిమెంటు రోడ్డు నిర్మాణానికి రూ.8.80 లక్షలు మంజూరయ్యాయి. శంఖుస్థాపన కార్యక్రమంలో టీడీపీ నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, గురిజాల వెంకటరమణయ్య, రోడ్డా కొండయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ వర్కర్లతో సమావేశం

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని 28వ డివిజన్లో శానిటేషన్ వర్కర్లతో రెండు నెలలకోసారి జరిగే సమావేశం ఏర్పాటు చేశారు. డివిజన్లో ఎక్కడా చెత్త ఉండకూడదని, కాలువలు, రోడ్లు శుభ్రంగా ఉండాలని, వర్కర్లు నిర్లక్ష్యంగా ఉండకూడదని, ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రతి ఇంటికి వెళ్లి చెత్త తీసుకోవాలని సమావేశంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ చెక్క అహల్య సాయిసునీల్, శానిటేషన్ ఎస్ఎస్ వెంకటేశ్వర్లు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శేషయ్య, సెక్రటరీలు మల్లికార్జున్, ఈశ్వరయ్య, మేస్త్రీలు అన్వర్, చిట్టిబాబు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు 'కంచి' ట్రస్ట్ ఆర్థికసాయం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన రెండు కుటుంబాల వారికి 10వేల రూపాయల వంతున 20వేల రూపాయలను శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి అందజేశారు. నిత్యాన్న దాతగా, అనేక సామాజిక సేవా కార్యక్రమాల ప్రదాతగా ఉన్న పరమేశ్వరరెడ్డి ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండేళ్ళక్రితం నిత్యాన్నదానాన్ని ప్రారంభించి అందుకుగాను దాదాపు 65లక్షల రూపాయలతో అధునాతన భవనాన్ని కూడా నిర్మించి రోజుకు ఆరేడు వందల మందికి అన్నదానం అన్ని రకాల కూరలతో అత్యంత రుచికరంగా అందిస్తున్నారు. దాంతోపాటు ఆత్మకూరు పట్టణ వాసుల ప్రయోజనార్థం ఒక శవయాత్రా రథాన్ని తమ ట్రస్ట్ ద్వారా ఏర్పాటుచేశారు. ఐదు శవ శీతల పేటికలను కూడా తమ ట్రస్ట్ ద్వారా సమకూర్చారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి మట్టి ఖర్చులకోసం తమవంతుగా ట్రస్ట్ ద్వారా 10వేల రూపాయల వంతున ఆర్థికసాయ మందిస్తున్నారు. టెన్త్‌లో ప్రతిభచూపి అధికారమార్కులు సాధించిన విద్యార్థులకు 20వేలు, 15వేలు, 10వేల రూపాయల వంతున ప్రోత్సాహక నగదు పారితోషికాలను అందజేస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారిని సన్మానిస్తున్నారు. నిత్యం వేలాదిమంది ప్రయాణీకులు వేచి ఉండే ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండు, నెల్లూరుపాళెం కూడలివద్ద త్రాగునీరు లేక అందరూ అలమటిస్తుండగా గమనించిన కంచి పరమేశ్వరరెడ్డి సత్వరమే స్పందించి నిత్యంత వేలాదిమంది ప్రయాణీకులకు శీతలత్రాగునీటి అందిస్తున్నారు. ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన 13వ వార్డుకు చెందిన సయ్యద్‌అబ్దుల్ మునాఫ్, 23వ వార్డుకు చెందిన మాచవరం పద్మావతమ్మ కుటుంబాలను పరమేశ్వరరెడ్డి పరామర్శించి ఆయా కుటుంబాలకు 10వేల రూపాయల వంతున 20వేల రూపాయలను అందజేశారు. ఆయా కుటుంబాలకు తాను అండగా ఉంటానని కూడా ఆయన భరోసా ఇచ్చారు. మృతిచెందిన అనేక పేదకుటుంబాల వారికి కంచి అందజేస్తున్న ఆర్థికసాయం ఎంతో వెసులుబాటుగా ఉంది. ఆయన దయార్థ్ర హృదయానికి అందరూ శతకోటి వందనాలు తెలుపుతున్నారు. ఇన్ని రకాలుగా సామాజిక సేవలందిస్తున్న కంచి సేవలను సర్వత్రా కొనియాడుతూ ఆయనకు దైవబలం పెరగాలని, ఇంకా ఎన్నోరకాల సేవలు అందించాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. శుక్రవారం సాయమందుకున్న మృతుల కుటుంబాలవారు పరమేశ్వరరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిట్రగుంట - తిరుపతి మెమో రైళ్లను ఏర్పాటు చేయండి




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ నేత షేక్ నూరుద్దీన్ సికింద్రాబాద్ - గూడూర్ మధ్య నడిచే సింహపురి ఎక్స్‌ప్రెస్ రైలు వేళలలో మార్పుకు కృషిచేసిన నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ నూరుద్దీన్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరోనా ముందు నడిచేటువంటి గుంటూరు-తిరుపతి రైలును రైల్వే అధికారులు నంద్యాల కడప మీదుగా నడుపుతున్నందున బిట్రగుంట నుండి తిరుపతికి మేము రైలు ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. బిట్రగుంట నుండి తిరుపతికి రైలు ఏర్పాటు చేస్తే గూడూరు, వెంకటగిరి, కాళహస్తి, తిరుపతికి వెళ్లేందుకు అటు విద్యార్థులకు వ్యాపారస్తులకు ఉద్యోగస్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. కాబట్టి బిట్రగుంట-తిరుపతి-బిట్రగుంట ప్యాసింజర్ రైలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే బిట్రగుంటలో ఇంటర్సిటీ, జనశతాబ్ది ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లకు హాల్టింగ్ కల్పించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ నేతలు దాసరి సునీల్, బత్తుల రవిచంద్ర, ఫ్రాన్సిస్ ఆరోగ్యదాస్, షేక్ అహ్మద్ భాషా, చిట్టేటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న తౌఫిక్





**నెల్లూరు/మూలాపేట, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని విఆర్సీ సెంటర్లో పిచ్చోడుగా తిరుగుతున్న ఒక అనాధ వ్యక్తిని చూసి వైసీపీ విద్యార్థి విభాగ నాయకుడు షేక్ తౌఫిక్ చెల్లించిపోయాడు. ఒక సొంత అన్నలాగా ఆదరించి అప్పటికప్పుడే అతన్ని ఒక ఉల్లాసంగా ఉండే వ్యక్తి లాగా తయారు చేశారు. తన సొంత నిధులను వెచ్చించి మామూలు మనిషి లాగా తయారు చేశారు. రాజకీయాలే కాకుండా అంత మానవత్వం కూడా ప్రతి ఒక్కరికి ఉండే విధంగా మన మనసులను అలాంటి వారిపై దృష్టి పెట్టాలని కోరారు. జనజీవనంలో అతను తిరిగి జీవించేలా ఆయన కావలసిన వసతులు కల్పించడంతోపాటు ఉండేదానికి వసతి కల్పించాడు. ఇలాంటి వ్యక్తులని ప్రభుత్వపరంగా చదువుకునేందుకు కూడా చర్యలు తీసుకొని రోడ్డుమీద అనాధలుగా తిరుగుతున్న మానసిక రోగులను గుర్తించి కావలసిన వసతులను ప్రభుత్వం కూడా చర్యలు కల్పించే విధంగా చూడాలని కోరారు.

## దెబ్బతిన్న వరి పంట పరిశీలన



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** వాయుగుండం కారణంగా ఇటీవల కురిసిన ఎడతెరిపిలేని వర్షాలకు మండలంలోని మొదటి గ్రామానికి చెందిన గుండు బోయిన వెంకటేశ్వర్లు యొక్క వరి పొలం దెబ్బతినింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా వ్యవసాయ అధికారులు సత్యవాణి, నర్సోజిలు శుక్రవారం వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొదటి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లుకు చెందిన మూడున్నర ఎకరాల వరిసాగు పొలం వర్షం కారణంగా దెబ్బతిన్నట్లు గుర్తించామని పంట నష్టపరిహారం కొరకు అతని పేరును ప్రభుత్వానికి పంపాలని ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. రబి వరి సాగుకు సిద్ధమయ్యే ప్రజలు వాతావరణాన్ని గుర్తించి మరియు వ్యవసాయ అధికారులు సూచనల వరకు విత్తనాలు చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య, విస్తరణ అధికారిని సాయి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న కారును, బైకును ఢీకొన్న మరో కారు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు నుంచి నెల్లూరుకు వెళ్లే మార్గంలో పొదలకూరు సమీపంలో ఉన్న ఓ దాబా వద్ద శుక్రవారం ఆగి ఉన్న కారును, బైకును మరో కారు వేగంగా వస్తూ ఢీకొంది. నెల్లూరు నుంచి వేగంగా వస్తున్న కారు ఇక్కడ రోడ్డు పక్కన ఆగి ఉన్న వీటిని ఢీకొంది. దీంతో కారు, మోటర్ బైక్ తీవ్రంగా దెబ్బతిన్నాయి.

## జనసేన ఆధ్వర్యంలో కూరగాయలు పంపిణీ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో గిరిజన కుటుంబాలకు తుఫాను సందర్భంగా కూరగాయలు పంపిణీ కార్యక్రమాన్ని జనసేన పార్టీ చేపట్టింది. శుక్రవారం పైన పంచాయతీ చిన్న గిరిజన సంఘం కాలనీ కుటుంబాలకు కూరగాయలు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు సురేష్ బాబు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జనసేన పార్టీ నాయకులు మాట్లాడారు. తుఫాను నేపథ్యంలో జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలిచినామని పేర్కొన్నారు. పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గిరిజన కుటుంబాలకు సాయం చేసినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ భవాని నాయుడు, జన సైనికుల రహీం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాపూరు ఈఓపీఆర్డీగా బాలకృష్ణా రెడ్డి



**రాపూరు, మేజర్‌న్యూస్ :** మండల పంచాయతీ విస్తరణ అధికారి (ఈఓపీఆర్డీ)గా బాలకృష్ణారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఈఓపీఆర్డీగా పని చేస్తున్న ఏడుకొండలు ప్రకాశం జిల్లాకు బదిలీ కావడంతో కంబాలపల్లి పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న బాలకృష్ణా రెడ్డిని ఇన్‌చార్జ్ ఈఓపీఆర్డీగా నియమిస్తూ ఎంపీడీఓ భవానీ ఉత్తర్వులు జారీచేశారు. దీంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

# విద్యుత్ శాఖ సిబ్బంది శ్రమ మరువలేనిది

### విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** తుఫాను సమయంలో జిల్లాలోని విద్యుత్ శాఖ సిబ్బంది చక్కగా పనిచేశారని విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతోపాటు వివిధ విభాగాల అధికారులతో శుక్రవారం టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష్ రావు జిల్లాలోని అధికారులకు, సిబ్బందికి తుఫాన్ ముందస్తు చర్యల ఏర్పాట్లు అభినందనీయమని తెలపడం జరిగిందని ఎస్ఈ తెలిపారు. అన్ని డివిజన్‌ల అధికారులు సిబ్బంది తుఫాన్ ముందస్తు చర్యలు చాలా బాగా తీసుకున్నారని ఎక్కడ ఏ అవసరం వచ్చినా వెంటనే విద్యుత్ పునరుద్ధించడానికి టీమ్స్ ఏర్పాటు చేసుకున్నాయని దాదాపు 700 మంది వర్కర్స్‌ను టీములుగా ఏర్పాటు చేసి సూళ్లూరుపేటలో తీరం దాటుతుందన్న హెచ్చరికలతో ముందుగానే టీంలను, అధికారులను సూళ్లూరుపేటకు పంపడం జరిగిందన్నారు. అలాగే పోల్స్ డ్రిల్లింగ్ మిషన్స్, పవర్ సాస్, లైట్స్ అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ అధికారులకు, సిబ్బందికి, కాంట్రాక్టర్ లకు, సబ్ స్టేషన్ సిబ్బందికి, పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇదంతా ఒకరి వల్ల సాధ్యం కాదని డివిజన్‌ల అధికారులు, సిబ్బంది అంతా టీం వర్క్ చేస్తేనే ఏదయినా సాధ్యం అని తెలిపారు. డివిజన్‌లో బకాయిలు చాల ఎక్కువుగా ఉన్నాయని బకాయిలు వెంటనే వసూలు చేయాలని ఆదేశించారు. డీసీ లిస్ట్ పక్కాగా చేయాలని లేనిచో చర్యలు తప్పవని తెలిపారు. డీసీ లిస్ట్ గడువు లోగా పూర్తి చేసి



రెవిన్యూ కార్యాలయానికి పంపని యెడల వారికి షోకాజ్ నోటీస్‌లు జారిచేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని మీరు బాగా పనిచేస్తే వినియోగదారుని దగ్గర మంచి పేరు వస్తుంది, సంస్థకు మంచిపేరు వస్తుందని తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్‌లో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి పాల్గొన్నారు.

# హెల్మెట్, డ్రైవింగ్‌పై విద్యార్థులకు అవగాహన



**కావలి, మేజన్‌న్యూస్ :** కావలి రూరల మండలం రుద్రకోటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం హెల్మెట్, డ్రైవింగ్ పై విద్యార్థులకు కావలి రూరల్ సీఐ జి.రాజేశ్వరరావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుట వలన రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు ఎక్కువ శాతం తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని దానివలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఈ విషయాన్ని విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు గుర్తించి తప్పకుండా హెల్మెట్ ధరించాలి.. హెల్మెట్ ధరించి సుఖవంతమైన ప్రయాణాన్ని చేయాలని అలాగే ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చేయరాదని మైనర్లు వాహనాలు నడప రాదని రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించి ప్రాణాలను రక్షించుకోవాలని కోరారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కొందరు మానసిక ఒత్తిడి సమస్యల వలన చెడు వ్యసనాలకు లోనై డ్రగ్స్ సేవించడం, వాటికి బానిసలై నేరాలకు పాల్పడుతున్నారని మాదక ద్రవ్యాలు వాడకం వలన ఆరోగ్యపరంగా, ఆర్థికంగా, తీవ్రంగా నష్టపోతారని తెలియజేశారు. ఒకసారి డ్రగ్స్ కేసులో పట్టుబడి పోలీసులు రికార్డులో పేరు నమోదు అయితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని పాస్‌పోర్ట్, వీసాలు వంటివి రావని సమాజంలో గౌరవం కోల్పోతారని తెలిపారు. మీ ప్రాణం ఎంతో విలువైందని మీ మీద మీ కుటుంబం ఆధారపడి ఉంటుందని దృష్టిలో ఉంచుకొని హెల్మెట్ లేకుండా, మద్యం సేవించి, నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదని పేర్కొన్నారు. విద్యార్థులు యువత మాదక ద్రవ్యాలు మీ దరి చేరకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని అలవాటు చేసుకుని బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

# దొంగతనాలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలి

### పొదలకూరు సీఐ రాంబాబు, ఎస్ఐ హనీఫ్

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం దొంగతనాలపై అన్నీ దుకాణాదారులతో సీఐ రాంబాబు ఎస్ఐ హనీఫ్‌లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ, ఎస్ఐలు మాట్లాడుతూ.. దొంగతనాలపై ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతీ దుకాణానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. పొదలకూరు మండలంలో త్వరలో 152 లొకేషన్‌లలో 156 సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని త్వరలో ప్రభుత్వమే సిసి కెమరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అన్నీ జాగ్రత్తలు తీసుకుంటే నేరాలు కూడ తగ్గుముఖం పడుతాయని అన్నారు.ప్రతీ దుకాణానికి రెండు సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని అవి కూడ రోడ్డుపై వెళ్లే వారి వీడియో తీసే విధంగా అమర్చుకోవాలని కోరారు. దుకాణాదారులు మహిళా దొంగలతో



కూడ అప్రమత్తంగా ఉండాలని ఆదమరిస్తే కాజేస్తారని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటుతో దొంగలను త్వరగా పట్టుకునే అవకాశం ఉందని అన్నారు. ప్రతీ ఒక్క దుకాణాదారుడు హెచ్‌డి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోగలిగితే ఏదైన చోరి జరిగినప్పుడు ఆ విజువల్స్‌తో దుండగులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుదని తెలిపారు. గురువారం అర్ధరాత్రి ఓ బంగారు దుకాణంలో చోరికి యత్నించిన వారిని త్వరలో పట్టుకుంటామని అన్నారు. అపరిమిత వ్యక్తులు పట్టల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇళ్లకు తాళాలు వేసి ఎక్కువ రోజులు ఊరి ప్రయాణాలు చేసే సమయంలో తమ వివరలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని అన్నారు. మండలంలో ఎక్కడైనా గుర్తు తెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ అక్తర్ భాషా, రసూల్, భాస్కర్, సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం ఆకస్మికంగా తనిఖీ : ఎంపీడీఓ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండల పరిధిలోని సర్వాయపాలెం గ్రామ సచివాలయాన్ని శుక్రవారం ఎంపీడీవో సీహెచ్ శ్రీదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరుకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించిన ఆమె సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఏ సమస్యలమీద ఎక్కువగా సచివాలయానికి గ్రామ ప్రజలు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సచివాలయం ద్వారా అందాల్సిన సేవలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆ దిశగా సిబ్బంది కృషి చేయాలన్నారు. సచివాలయానికి వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గిరిజనులు



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వరిని పంచాయితీ పరిధిలోని వీరారెడ్డిపాలెం గిరిజన కాలనీకి చెందిన వాసులు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి శుక్రవారం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ కాలనీకి సమీపాన ఉన్న కలుజు కాలువ పూడికతీత పనులను విపిఆర్ ఫౌండేషన్ ద్వారా తీసినందుకు తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. వర్షాల సమయంలో వరిని చెరువు కలుజు ద్వారా ఈ కాలువకు వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుందని ఆ సమయంలో కాలువలో పూడిక తీయని కారణంగా సమీపాన ఉన్న తమ గ్రామంలోకి కాలంలోని వరద నీరు ప్రవహించి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని ఆమె తమ సొంత నిధులతో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా భారీ యంత్రాలతో పూడికతీయుట పనులు చేసి తమకు మేలు చేసిందని తెలిపారు. ఈమేరకు కృతజ్ఞతలు తెలియజేశామని పేర్కొన్నారు.

## ఏపీలో మధ్యాహ్న భోజనంలో మార్పులు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ఏపీలో మధ్యాహ్న భోజనంలో నాణ్యత పెంచుతూ మెనూలో దీపావళి నుంచి మార్పులు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రెగ్యులర్ ఫుడ్తో పాటు వారంలో 5 రోజులు ఇస్తున్న గుడ్డను 3 రోజులుపాటు వేపుడు, కూర రూపంలో ఇవ్వనున్నారు. రాగి



జావతోపాటు వారంలో కొన్ని రోజులు కేక్, డ్రైఫ్రూట్స్ లడ్డూను అందిస్తారు. ఓ రోజు అరటి పండు కూడా మెనూలో చేరుస్తారు.

### ఈనెల 22న బంగాళాఖాతంలో..

# మరో అల్పపీడనం

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బంగాళాఖాతంలో ముంచుకొస్తున్న మరో అల్పపీడనం ఈనెల 20న ఉత్తర అండమాన్‌లో ఉపరితల ఆవర్తనం ఈనెల 22న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం వాయవ్య దిశగా కదిలి మరింత బలపడనున్న అల్పపీడనం ఈనెల 21 వరకు ఏపీకి వర్షసూచన ఉందని వాతావరణ శాఖ ఒక ప్రకటనలో తెలిపారు.

# నీటి ప్రవాహానికి తెగిన నెల్లూరు టు తాటిపర్తి రోడ్డు

## రోడ్డు దెబ్బతినకుండా శాశ్వత తూములను ఏర్పాటు చేయాలి : సీపీఎం






**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూరు రామయ్య చెరువు వద్ద గ్రామాలకు పోయే నెల్లూరు తాటిపర్తి రోడ్డు దెబ్బ తినకుండా శాశ్వత ప్రాతిపదికన తూములను ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో 17వ కిలోమీటర్ తూము వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమం లో పాల్గొన్న సీపీఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు మండల కమిటీ సభ్యులు పూడిపర్తి జనార్ధన్‌లు మాట్లాడుతూ.. ప్రస్తుతం తాటిపర్తి రోడ్డు పనులు జరుగుతున్నాయని అయితే రోడ్డు పైన కనుపూరు కాలువ నీళ్లు, రామయ్య చెరువు నీళ్లు, ఎల్లవనీళ్లు రోడ్డు మీద పారుతుండడంతో రోడ్డు కు గండ్లు పడిపోయి వాహనాలు వెళ్లేందుకు ప్రయాణికులకు తీవ్రమైన అసౌకర్యం కలుగు తున్నదనీ, ఈ మార్గం గుండా నెల్లూరు రూరల్ మండలంలోని 15 గ్రామ పంచాయతీలు, పొదలకూరు మండలం, సంగం మండలాలకు పోయే వందలాది వాహనాలు, వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అయితే దీనికి శాశ్వత పరిష్కారం మార్గంగా ఈ నీళ్లు పోయేందుకు రెండు చోట్ల తూములు ఉండేవని ప్రస్తుతం అవి లోపలికి కృంగిపోయినందువల్ల నీళ్లు వెళ్లకపోవడంతో రోడ్డు మీద పారి దెబ్బతింటుందని అన్నారు. దీనికోసం ఈ రెండు చోట్ల శాశ్వత ప్రాతిపదికన తూములను వేసి నీళ్లను మూలవాగుల గుండా నెల్లూరు కాలువలోకి పంపించినట్లయితే రోడ్డు దెబ్బ తినకుండా ఉంటుందని కాబట్టి వెంటనే ఈ రెండు చోట్ల తూములను వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ సభ్యులు జానా లక్ష్మీ ప్రసాద్, శ్రీపతి వెంకయ్య, అట్లా అనిల్, బాలు ఆదిశేషయ్య, అచ్చి అనంతయ్య, పేరిసెట్ల రత్నం, పర్చూరు ప్రభాకర్, మరిమేసి కామాక్షయ్య, పాదర్తి మస్తాన్, బద్దిపూడి వెంకటసుబ్బయ్య, పాదర్తి అంజయ్య, పాదర్తి చిరంజీవి తుళ్లూరు లక్ష్మయ్య, పాదర్తి మస్తానయ్య, పాదర్తి మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్‌యూ 50 వసంతాల సభలను జయప్రదం చేయండి




**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) 1974లో ఏర్పడింది 2024కి, 50 సంవత్సరాలు సందర్భంగా కామ్రేడ్ జార్జిరెడ్డి జంపాల వార సత్వంతో విద్యార్థుల సమస్యలుపై అనేక సమ రసిల పోరాటాలు చేసింది. ఈ సందర్భంగా ఈనెల 24వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీలో 50 వసంతాల సభ వేలాది మంది మాజీ పీడీ ఎస్‌యూ నాయకులతో కలిసి సభ జరుగుతుంది. ఈ సభ జయప్రదం కోసం శుక్రవారం నెల్లూరు సిటీలో సభపోస్టులను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్‌కె షారుక్ మాట్లా డుతూ.. పీడీఎస్‌యూ విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు చేసింది. కులాలకతీక మతాల కతీతంగా అందరికీ సమాన విద్య ఉపాధికై పీడీ ఎస్‌యూ పోరాటం చేస్తుంది. కనుక ఈ సభ జయప్రదం కోసం అన్ని రంగాల మేధావులు విద్యార్థులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మస్తాన్ నవీన్, సిటీ కమిషన్ సభ్యులు హర్ష, పూజిత, వంశీ, చరణం పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా చర్యలు

**కావలి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు కావలి డీఎస్పీ పి.శ్రీధర్ సూచనల మేరకు శుక్రవారం 16వ నెంబర్ కావలి జాతీయ రహదారిపై (బ్లాక్ స్పాట్స్) ప్రమాదాలు జరుగు స్థలాలను గుర్తించి, కావలి రూరల్ సీఐ రాజేశ్వరరావు సిబ్బందితో కలసి డ్రమ్ములు, టైర్స్‌లతో (వంపులు) కర్ప్వను ఏర్పాటు చేశారు. జాతీయ రహదారిపై ప్రమాదపు స్థలాలను గుర్తించి వాహనదారులకు ప్రాణహాని జరగకుండా ముందస్తు జాగ్రత్తల కోసంవేగ నియంత్రణను అదుపు చేయాలని రహదారిపై సీఐ ఆధ్వర్యంలో సిబ్బందితో వెళ్లి డ్రమ్ములు, టైర్లు ఉపయోగించి కర్ప్వ ఏర్పాటు చేశారు. వేగంకన్నా ప్రాణం చాలా విలువైందని వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు ప్రమాదపు స్థలాల దగ్గర వేగ నియంత్రణ పాటిస్తూ ప్రాణాలను కాపాడుకోవాలని సీఐ రాజేశ్వరరావు వాహనదారులకు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ తోపాటు ఎస్ఐలు సీహెచ్ తిరుమలరెడ్డి, ఎం.బాజీబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



## పూడిక తీశారు.. రోడ్డుకు అడ్డంగా మట్టి వేశారు..



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వరిని పంచా యతీ పరిధిలో ఉన్న వీరారెడ్డిపాలెం గిరిజన కాలనీకి సమీ పాన ఉన్న కలుజు కాలువలు ఇటీవల పూడికతీత పనులు చేపట్టారు. అయితే కాలువలోని పూడిక తీత పనుల ద్వారా వచ్చిన మట్టిని ఎస్టీ కాలనీలో ఉన్న సీసీ రోడ్డుకు అడ్డంగా వేశారు. దీంతో వాహన చోధకులు స్థానికులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. రాత్రి వేళలో రోడ్డుపై మట్టి గుట్టలు గుర్తించలేని వాహనదారులు ప్రమాదాలు జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రోడ్డుపై వేసిన మట్టి గుట్టలను తొలగించాలని స్థానికులు కోరారు.

## పీఎం చిత్రపటాలను అందజేసిన కంది



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై శ్రీనివాసరావును, ఎంపీడీవోను శుక్రవారం ఆత్మకూరు బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి మండలంలో శాంతి భద్రతల గురించి మాట్లాడారు. అనంతరం ఎంపీడీవోని కలసి మండల అభివృద్ధి గ్రామాల అభివృద్ధి గురించి చర్చించారు. అనంతరం భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాలను అందించారు. వీరితోపాటు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ జాతరకి తహసీల్దార్‌కి ఆహ్వానం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురంలో ఈనెల 22న జరిగే జాతరకు రెవెన్యూ శాఖ తరపున సహాయ సహకారాలు అందించాలని సైదాపురం తహసీల్దార్ రమాదేవికి పోలేరమ్మ జాతర కమిటీ సభ్యులు నెల్లూరు రమాదేవి, చింతా రామీరెడ్డి, గురు ప్రసాద్ వినతిపత్రం అందజేశారు. రెండు రోజులపాటు జాతర వైభవంగా నిర్వహిస్తామని, అమ్మవారిని దర్శించుకుని, వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రెవెన్యూ శాఖ ఏర్పాట్లు చేయాలని జాతర కమిటీ సభ్యులు తెలిపారు.

## దుకాణదారులు తప్పక నిబంధనలు పాటించండి



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వ్యాపారస్తులు తప్పక ప్రతి వస్తువును అమ్మే సమయంలో నిబంధనలు పాటించాలని ఫుడ్ సేఫ్టీ అధికారిణి నీరజ సూచించారు. శుక్రవారం వరికుంటపాడు మండల కేంద్రంలో పలు దుకాణాలను ఆమె తనిఖీ చేసి సరైన లైసెన్సు లేని వారికి నోటీసులు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఫారం వారు అందజేసిన ఫిర్యాదు మేరకు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిణి తనిఖీలు చేపట్టారు. ఒక వస్తువు కొన్న అమ్మినతప్పక తయారుచేసిన తేదీ, గడువు తేదీలు ప్యాకెట్లపై ఉంటేనే అమ్మకాలు చేయాలని అలాకాకుండా నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేస్తున్నారనే సమాచారంతో పలు దుకాణాలు మూసి వేయటం కొసమెరిపేనన్నారు.

## ఉచితంగా నట్టల నివారణ మందులు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని మేకల మరియు గొర్రెలకు సంబంధించి నట్టాల నివారణ మందులు ఉచితంగా పంపిణీ శనివారం నుంచి 15 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని మర్రిపాడు పశు సంవర్ధన శాఖ ఏడి జయంతి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున ఈ మందులను రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె పేర్కొన్నారు. సీజన్లో వచ్చేటటువంటి వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ఈ మందులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

# నిధులు కేటాయించి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** బడ్జెట్లో నిధులు కేటాయించి వెలుగొండ ప్రాజెక్టును ప్రభుత్వం త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని వెలుగొండ సాధన సమితి నాయకుడు డాక్టరు శ్యాంప్రసాద్, సాగునీటి రంగ నిపుణుడు నారాయణరెడ్డి పేర్కొన్నారు. స్థానిక కోట్నీస్ వైద్యశాలలో శుక్రవారం వెలుగొండ సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా సాధన సమితి, ప్రజా సంఘాల నాయకులతో కలిసి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కడప, ప్రకాశం, నెల్లూరు జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాల్లో రైతులకు సాగు నీరు, తాగునీరు అందించే బృహత్తర ప్రాధాన్యత కలిగినది వెలుగొండ ప్రాజెక్టు అన్నారు. మూడు జిల్లాల్లో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరును అందించటంతోపాటు వెనుకబడిన 30 మండలాల్లో ప్రజలకు తాగునీరు అందించే ఉద్దేశ్యంతో ప్రాజెక్టు రూపకల్పన జరిగిందన్నారు. అయితే ప్రాజెక్టు పూర్తి చేయటం పట్ల పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారన్నారు. ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని ఇటీవల వెలుగొండ సాధన సమితి ఆధ్వర్యంలో అల్టిమేటం జారీ చేయటం జరిగిందన్నారు. జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో వెలుగొండ ప్రాజెక్టుకు తగినంత నిధులు కేటాయించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోకపోతే ప్రస్తుతం ప్రకటనలకు పరిమితమైె వెలుగొండ సాధన సమితి ఉద్యమం ఉధృతమవుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి అంతా అమరావతి చుట్టూ తిరుగుతుందన్నారు. అలా కాకుండా ప్రభుత్వం అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, ప్రాజెక్టులు, పరిశ్రమలు, సాగు, తాగునీరు, విభజన హామీల సమస్యలపై జనవరి నుంచి పెద్దఎత్తున ఆందోళనకు సిద్ధమవుతున్నామన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తయిన మూడు జిల్లాల్లో వెనుకబడిన ప్రాంతాల్లో ఫ్లోరైడ్ సమస్యతో బాధపడే వారికి తాగునీరు అందుబాటులోకి వచ్చి కిడ్నీ సమస్యలాంటి అనారోగ్యాల బారినపడకుండా ఉంటారన్నారు. పార్టీలకతీతంగా వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కోసం ఉద్యమించి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. అలాగే వెలుగొండ ప్రాజెక్టు పనులు ప్రస్తుతం ఏదశలో ఉన్నాయి. ఎక్కడ ఆగిపోయి ఉన్నాయి. ప్రాజెక్టు పూర్తయిన కలిగే ప్రయోజనాల గురించి క్షుణ్ణంగా ప్రస్తావించారు. కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు దస్తగిరి అహమ్మద్, రామిరెడ్డి, రైతు సంఘం నాయకుడు వెంకటయ్య, ఫడ్స్ డైరెక్టరు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానవతావాది, సంస్కరణాభిలాషి జస్టిస్ లక్ష్మణరావు




## రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవి ప్రకాష్

**కావలి, మేజర్‌న్యూస్ :** రెడ్ క్రాస్ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులుగా సుదీర్ఘకాలంగా పనిచేసిన జస్టిస్ అంబటి లక్ష్మణరావుకు శుక్రవారం కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ మాట్లాడుతూ.. అంబటి లక్ష్మణరావు అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తిగా పనిచేసి, పదవీవిరమణ అనంతరం రెడ్‌క్రాస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి, పలు నూతన సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ప్రత్యేకంగా కావలి రెడ్‌క్రాస్‌కు సహకారం అందించారని అన్నారు. ఎన్నికల నిఘా వేదిక స్థాపించి, పారదర్శక ఎన్నికల నిర్వహణకు కృషి చేసారని, జాతీయ రహదారుల ప్రక్కన మద్యం అమ్మకాల నిషేధం కోసం పోరాడారని వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బాధ్యులు కలికి శ్రీహరి రెడ్డి,హరినారప రెడ్డి, బీఎస్ ప్రసాదం, రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## మార్చి నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** హౌసింగ్ లేఅవుట్లలో ఆప్షన్-1.2 కింద ఇళ్ల నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులు వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని హౌసింగ్ ఈఈ దయాకర్ సూచించారు. మండలంలోని శకునాలపల్లి, పుల్లాయపల్లి గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న పక్కాగృహాలను పరిశీలించి లబ్ధిదారులకు తగు సూచనలు. సలహాలు అందజేశారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాదిహామీ పథకం కింద గృహా లబ్ధిదారులకు అందాల్సిన 90 రోజుల పనిదినాల నగదును త్వరితగతిన అందించాలన్నారు. లబ్ధిదారులు పొదుపు గ్రూపుల్లో సభ్యులు అయినట్లయితే వారికి రూ.35వేల రుణం ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అప్పాజీ, హౌసింగ్ ఏఈ రామకృష్ణ ఏపీఎం వాజారంతుల్లా, ఏపీవో శ్రీనివాసులు, వర్క్ ఇన్స్‌ఫెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షరీఫ్‌లు పాల్గొన్నారు.

## సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పంటల సాగులో రైతులు తగు సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాదించేలా గ్రామ వ్యవసాయ సహాయకులు చర్యలు చేపట్టాలని జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ లక్ష్మీమాధురి, కృషివిజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్త విజయకుమార్ నాయర్లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక స్త్రీశక్తి భవనంలోని సబ్ డివిజన్లో వ్యవసాయ సహాయకులకు సామర్థ పెంపుపై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంటల సాగులో మేలైన వంగడాలు ఎంచు కోవడంతో విత్తనశుద్ధి తప్పనిసరిగా చేయించాలన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున పంటలో నీరు నిల్వ లేకుండా చూసుకోవడంతోపాటు తెగుళ్ల వ్యాప్తి, వాటి నివారణ పద్ధతులను వివరించాలన్నారు. రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం శనగ మినుము, వరి, జొన్నలో మేలైన వంగడాలు, పంటకాలు, దిగుబడులు, తెగుళ్లు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ పీచెన్నారెడ్డి, వ్యవసాయాధికారులు వెంకటసుబ్బారెడ్డి, చక్రవర్తి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**నెల్లూరు , కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని 33/11 కె.వి. శెట్టిగుంట రోడ్డు సబ్ స్టేషన్ పరిధిలోని 11 కె.వి. ఇండస్ట్రియల్ ఫీడర్ నందు మరమ్మతుల కారణంగా అయ్యప్ప తోట, దీనదయల్ నగర్, పల్లిపాడు రోడ్డు పరిసర ప్రాంతాల్లో ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. 33/11 కె.వి. వెంకటేశ్వర పురం సబ్ స్టేషన్ పరిధిలోని 11కె.వి గాంధీగిరిజన కాలనీ ఫీడర్ నందు మరమ్మతుల కారణంగా గాంధీగిరిజన కాలనీ, వారాది సెంటర్, సాలుచింతల పరిసర ప్రాంతాల్లో ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. అలాగే 33/11 కె.వి. యనమల వారి దిన్నె సబ్ స్టేషన్ పరిధి లోని 11 కె.వి. బలిజపాలెం ఫీడర్ నందు మరమ్మతుల కారణంగా ఆకుతోట, బలిజ పాలెం, మిట్టపాలెం, మల్లెలమ్మ తోట పరిసర ప్రాంతాల్లో ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. 33/11 కె.వి. ఎంజీ నగర్ సబ్ స్టేషన్ నందు మరమ్మతుల కారణంగా బ్రహ్మానందపురం, రాజగోపాలపురం, ఆదర్శ నగర్, సుజాతమ్మ కాలనీ, జేవీఆర్ కాలనీ, లక్ష్మీనరసింహాపురం, బెజవాడ ఓబుల్ రెడ్డి నగర్, కెవిఆర్ పెట్రోల్ బంక్ ఏరియా, ఎస్పీ ఆఫీస్, నీలగిరి సంఘం, బట్వాడి పాలెం, బార షాహిద్ దర్గా పరిసర ప్రాంతాల్లో ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు విద్యుత్ సరఫరా వేస్తామని తెలిపారు. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.

## 31వ తేదీ వరకు ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు అవకాశం : డీఈఓ రామారావు

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు ఈనెల 31 తేదీ వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ గడువులు పొడిగిస్తూ ఉత్తర్వులు చారి అయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎటువంటి ఫైన్ లేకుండా ఈనెల 25వ తేదీ వరకు ప్రవేశాలు చేసుకోవచ్చునని, 200 రూపాయల ఫైన్‌తో 29వ తేదీ వరకు ప్రవేశాలు చేసుకోవచ్చునని, 500 రూపాయల ఫైన్‌తో ఈనెల 31వ తేదీ వరకు ప్రవేశాలు చేసుకోవచ్చు అని, 31వ తేదీ తర్వాత ఎటువంటి పరిస్థితులను ఓపెన్ స్కూల్ ప్రవేశాల గడువు పెంచబడదని ఆయన తెలిపారు. కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ వ్యక్తిగతంగా కానీ ఏపీ ఆన్లైన్ కేంద్రం ద్వారా, గ్రామ వార్డు సచివాలయాల ద్వారా, అభ్యాసకుల అన్ని దశల ప్రవేశ దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసుకుని వచ్చునని తెలిపారు. మరింత సమాచారం కొరకు జిల్లా కోఆరినేటర్ 9000619699ను సంప్రదించాలని ఆయన సూచించారు.

## నిశ్చితార్థ వేడుకల్లో టీడీపీ నాయకులు



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని తీర ప్రాంతమైన రామచంద్రపురం గ్రామానికి చెందిన కిరణ్ నిశ్చితార్థం వేడుకల్లో మత్స్యకార టీడీపీ నాయకుడు ఆవుల వాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పంచాయతీ ఉప సర్పంచ్ నాగేంద్రబాబు, రామతీర్థం హైస్కూల్ చైర్మన్ పురిని హరి, కోలంగారి వరదరాజులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** పల్లె పండుగ- ప్రగతికి అండగా కార్యక్రమంలో భాగంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి శనివారం విడవలూరు మండలంలో పర్యటించనున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు విడవలూరు లోని ఇందిరమ్మ కాలనీలో, 10 గంటల 30 నిమిషాలకు వావిళ్ళ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుర్భరం.. అశ్వనీపురం గిరిజన వాసం

## నిధులు రాక.. నిర్మాణాలు సాగక.. గుడిసెలకే పరిమితం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రోడ్డుకు దూరంగా, పొలాల్లో నివాసాలు ఏర్పరుచుకున్న గిరిజనులు (యానాదులు) ప్రభుత్వ నిర్లక్ష్యంతో తాటాకు పూరిగుడిసెలకే పరిమితమై నివాసాలుంటూ దుర్భర పరిస్థితితో కొన సాగుతున్న వైనమిది. ఆత్మకూరు మండలం నువ్వురుపాడు మజరా అశ్వనీపురం సమీపంలోని పొలాల మధ్య జీవనం సాగిస్తున్న గిరిజనులు పలువురు దశాబ్దకాలంగా పక్కాగృహాలకు నోచుకోవడం లేదు. గతంలో పొలాల మధ్య తాటాకు పూరిగుడిసెలు నిర్మించుకున్న ఆ గిరిజనుల్లో 12మందికి ప్రభుత్వం పక్కాగృహాలు మంజూరుచేయగా నిర్మించుకున్నారు. మిగతా 15మందికి పదేళ్ళ క్రితం పక్కాగృహాలు మంజూరుకాగా ఆగిరిజనులు ఉన్న ఇళ్ళను తొలగించి పక్కాగృహాల నిర్మాణాలు ప్రారంభించి ఆప్రక్కనే పూరిగుడిసెలు నిర్మించుకొని నివాసాలుండసాగారు. తీరా చూస్తే వారికి బిల్లులు మంజూరుకాలేదు. దాంతో ఇళ్ళ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఇక ఆ విషయం గురించి ఎందరికి మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోనందున వారికి స్వంతంగా ఇళ్ళు నిర్మించుకునే స్తోమత లేక కూలీనాలీ పనులద్వారా జీవనం సాగిస్తూ తాటాకుపూరి గుడిసెల నివాసాలకే పరిమితమయ్యారు. గిరిజనులకు ఎన్నెన్నో పథకాలు అంటున్న ప్రభుత్వాలు వారు అనాదిగా రహదారులు, సైడుకాలువలు, తాగునీటి వసతిలేకుండా నానా అవస్థలు పడుతుండగా ఏడాదిన్నర క్రితం సిమెంటు రోడ్లు నిర్మించారు. తాగునీరు అందిస్తున్నారు. సైడుకాలువలు మాత్రం నిర్మించలేదు. కాగా రెండు కుటుంబాల వారు పక్కాగృహనిర్మాణ పనులు నిలిచిపోగా ప్రక్కనే పూరిగుడిసెలు నిర్మించుకొని నివాసం ఉంటుండగా రెండేళ్ళ క్రితం ఆగుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థికసాయం అందించకపోగా కనీసం వారికైనా పక్కాగృహాలు మంజూరుచేయలేదని వారు ఆవేదనతో తెలిపారు. తమకు గతంలో నిలిచిపోయిన గృహాల బిల్లులు చెల్లించి వాటిని పూర్తిచేసుకునే అవకాశం కల్పించాలని, ఇంకా అవసరమైన వారికి పక్కాగృహాలు మంజూరు చేయాలని పదేపదే ఏళ్ళతరబడి విలేకరులకు విన్నవించినా, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు మొరపెట్టుకుంటున్నా ఏమాత్రం ఫలితం లేకపోతుందని వారు తీవ్ర ఆవేదనతో తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వం మంజూరు చేసిన పక్కాగృహాలకు సంబంధించి బకాయిలు ఇక హుళక్కేనా అని పలువురు చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వం తొలుత రాష్ట్ర విభజనతో గృహ నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక ఆన్‌లైన్ ఖాతాలు ఏర్పడనందున బిల్లుల చెల్లింపు నిలిచిపోయిందని అప్పట్లో అధికారులు చెబుతుండేవారు. అప్పట్లో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక నియోజకవర్గంలో 19,239గృహాలు పూర్తికాగా 3815 గృహాలు వివిధ దశల్లో ఉండేవి. 9242మంది గృహాల నిర్మాణాలు ప్రారంభించలేదని తెలిపారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడగా వివిధ కారణాలతో మూడేళ్ళ తరువాత గృహనిర్మాణ కార్యక్రమం ఆరంభమైంది. అప్పటికే ఆత్మకూరు మండలంలో 150గృహాల నిర్మాణాలు నిలిచిపోగా దాదాపు 50లక్షల రూపాయల బకాయిలుండేవి. అశ్వనీపురం గిరిజన కాలనీలో 14ఇళ్ళ నిర్మాణం నిలిచిపోయి ఈనాటికీ పునాదులకే పరిమితమై కన్పిస్తున్నాయి. వారికి బిల్లులు చెల్లించనందున నిర్మాణం కొనసాగించలేక పూరిగుడిసెల్లో జీవనం సాగిస్తున్నారు. నాలుగు చినుకులు పడినా తమ అవస్థలు వర్ణనాతీతంగా ఉంటాయని వారు వాపోతున్నారు. తాము నిరుపేదలం కావడంతో స్వంతంగా ఈ గృహాలను నిర్మించు కోలేకున్నామని వారు చెబుతుంటారు. గతంలో గృహాల నిర్మాణాలు పూర్తిచేసిన పలువురికి తుదిబిల్లు కూడా రాలేదని చెబుతున్నారు. నియోజకవర్గంలోని ఆరుమండలాల్లో దాదాపు 3కోట్ల రూపాయల బకాయిలున్నాయని అప్పట్లో అధికారులు తెలిపారు. నేటి అధికారులను ఆ బకాయిల గురించి అడుగగా ఇంకా చెల్లించలేదని పేర్కొన్నారు. ఏళ్ళు గడిచిపోతున్నా ఆ బకాయిల గురించి ఎవరూ పట్టించుకోనందున ఇక హుళక్కే అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా నానా అవస్థలు పడుతున్న అశ్వనీపురం గిరిజనుల గృహనిర్మాణ బిల్లులు చెల్లించాలని, లేదా కొత్త ఇళ్ళు మంజూరుచేయాలని వారు కోరుతున్నారు. ఆరునెలల క్రితం అధికారులు వచ్చి తమకు ఇళ్ళు మంజూరుగురించి వివరాలు నమోదుచేసుకున్నారని, అయినా ఇంకా ఎలాంటి మంజూరులు లేవని వారు పేర్కొన్నారు. తాజాపాలకులు కానీ, ఉన్నతాధికారులుకానీ స్పందించి ఆగిరిజనుల తాటాకు గుడిసెల నివాసాలను తప్పించి పక్కాగృహాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఇసుక టెండర్ల రద్దు

## టెండర్లను ఆహ్వానించి లాటరీ ద్వారా ప్రకటించిన వైనం రద్దు చేసేందుకు జిల్లా కలెక్టర్ నిర్ణయం




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలోని పల్లెపాడు, విరువూరు, పడమటి కంభంపాడు, మినగల్లు ఇసుక రీచ్ లలో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇసుకను డంపింగ్ యార్డ్‌కు తరలించడం అలాగే లోడింగ్ చేసేందుకు టెండర్లను ఆహ్వానించింది. ఈ నాలుగు ఇసుక రీచ్ లకు సంబంధించి లాటరీ విధానంలో ఎంపిక చేసిన టెండర్లను రద్దు చేస్తూ జిల్లా కలెక్టర్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నాలుగు ఇసుక రీచ్ లకు సంబంధించి ప్రభుత్వం మాన్యువల్ పద్ధతిలో 114.90 రూపాయలకు నిర్దేశించింది. సుమారు 43 మంది కాంట్రాక్టర్లు ఈ టెండర్లను దక్కించేందుకు పోటీలు పడ్డారు. వారి కంపెనీల తరఫున బిడ్‌లను కూడా సమర్పించారు. కొందరు 36 రూపాయలకు కూడా టెండర్ దాఖలు చేయడం గమనార్హం. రాష్ట్ర పట్టణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ టెండర్ల మధ్యలో వచ్చి పారదర్శకంగా టెండర్లు నిర్వహిస్తున్నామని ప్రకటించి వెళ్లారు. మంత్రి వచ్చి వెళ్లిన ఒక గంట సేపు తర్వాత ఉన్నతాధికారులు సీల్ టెండర్ల ద్వారా వచ్చిన వారిలో ఎంపిక చేయాల్సింది పోయి లాటరీ విధానం అంటూ కొత్త విధానాన్ని అవలంబించారు. సీల్ టెండర్ల ద్వారా ఎంపిక చేయాల్సి ఉన్న చివరి నిమిషంలో లాటరీ విధానం అంటూ ప్రకటించడంతో కాంట్రాక్టర్లు అక్కడున్న అధికారులు విస్తు పోవాల్సిన పరిస్థితి. చివరికి లాటరీ విధానంలో ఓ నాలుగు కంపెనీలకు నాలుగు ఇసుక రీచ్ లను కేటాయించారు. అలాగే రిజర్వులను కూడా ఎంపిక చేశారు. ప్రభుత్వం సీల్డ్ టెండర్లను ఆహ్వానించిన నిబంధనలకు విరుద్ధంగా జిల్లా అధికారులు మాత్రం ఇష్ట రాజ్యాంగా లాటరీ విధానాన్ని అవలంబించడంతో పలువురు కాంట్రాక్టర్లు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే దీనిపై హైకోర్టుకు వెళ్లేందుకు కూడా రంగం సిద్ధం చేశారు. అధికారులు లాటరీ విధానం అవలంబించడం కూడా ఐఎన్ పిఆర్ డిడి స్వయంగా ఏర్పాటు చేసిన కెమెరాలు రికార్డు అయింది. అన్ని క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఈ టెండర్లను రద్దుచేసి రీ టెండర్లను పిలిచేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

ఇసుక వ్యవహారంలో రాష్ట్ర ప్రజలకు

# గుడ్ న్యూస్ చెప్పిన ప్రభుత్వం

- ట్రాక్టర్లలోనూ ఉచిత ఇసుక తరలింపుకు అనుమతి
- సీఎం ఆదేశాలతో ఉత్తర్వులు జారీ చేసిన గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా
- ఇప్పటి వరకు ఎడ్ల బండికి మాత్రమే అనుమతి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఏపీ ప్రభుత్వం ఇసుక విషయంలో గుడ్‌న్యూస్ చెప్పింది. ఇసుక రీచ్‌ల నుంచి ఇసుకను ట్రాక్టర్లల్లో తీసుకెళ్లేందుకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో స్థానిక అవసరాలకు ఇసుకను తీసుకెళ్లేందుకు కేవలం ఎడ్ల బండ్లకు మాత్రమే ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. సీఎం ఆదేశాల మేరకు ప్రస్తుతం ట్రాక్టర్లకూ అవకాశం కల్పిస్తూ గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక అవసరాల నిమిత్తమే ట్రాక్టర్లలో ఇసుకను తీసుకెళ్లవచ్చని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇసుక పాలసీలో సవరణ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజలకు ఇసుక కొరత రావద్దన్న ఉద్దేశంతో స్థానిక అవసరాలకు వాడుకునేలా ప్రభుత్వం ట్రాక్టర్లలో ఇసుకను తీసుకెళ్లేలా వెసులుబాటు కల్పించింది. ఇసుక లభ్యత లేదన్న కారణంతో ఇంటి నిర్మాణాలు ఆగిపోరాదని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా ఉండేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వుల్లో తెలిపారు. స్థానిక అవసరాలకు సరిపడేంత మోతాదులో ఇసుక రవాణాకు అనుమతించాలని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. గ్రామాల్లో నిర్మాణాలకు ఆటంకం లేకుండా స్థానిక అవసరాలకు సమీపంలోని వాగుల నుంచి ఇసుకను ఉచితంగా తీసుకెళ్లవచ్చని, అవసరమైనవారు ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లలోనూ రవాణా చేసుకోవచ్చని ముఖేష్ కుమార్ మీనా వెల్లడించారు.

# మలుపులవద్ద ఆందోళనకరంగా చెట్లు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు సోమశిల మార్గంలో రహదారి మలుపుల వద్ద చెట్లు ఆందోళనకరంగా ఉన్నాయని వాహనకారులు వాపోతున్నారు. రోడ్డుకిరువైపులా చెట్లు బాగా పెరిగి ఉన్నందున మలుపుల వద్ద ఎదురు వచ్చే వాహనాలు కన్పించకుండా అకస్మాత్తుగా వస్తుంటాయని, దాంతో ప్రమాదాలు జరుగుతుంటాయని వాహనకారులు, ప్రధానంగా ద్విచక్రవాహనకారులు చెబుతున్నారు. ఇలాంటి సమస్యలను గురించి సంబంధిత అధికారులు పట్టించుకునే పరిస్థితి లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారని వాహనకారులు ఆవేదనతో చెబుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగే చెట్లను తరచూ తొలగించాలని, మలుపుల వద్ద వెంటనే వాటి కొమ్మలు కొట్టి ప్రమాదకర పరిస్థితులను తప్పించాలని వాహనకారులు కోరుతున్నారు. ఇలాంటి సమస్యలు కూడా ఎవరో ఒకరు చెప్పేంతవరకు అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదా అని పలువురు వాహనకారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

# రైల్వేలైన్ ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆనంద్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు, చేజర్ల మండలాల్లో శుక్రవారం నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేలైన్ ప్రతిపాదిత ప్రాంతాలను నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పరిశీలించారు. నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం ఈప్రాంత చిరకాలవాంఛ కాగా ఇతర జిల్లాల్లో పనులు పూర్తికావస్తున్నా ఆత్మకూరు ప్రాంతంలో భూసేకరణ కూడా పూర్తికాలేదు. రైతులకు నష్టపరిహారం చెల్లించలేదు. కాగా ఇటీవల ఏర్పడిన నూతన ప్రభుత్వం, ప్రధానంగా ఆత్మకూరు ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈనేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఈ రైల్వేలైన్ భూసేకరణ గురించి ఈ లైన్ ఏర్పాటయ్యే చేజర్లమండలం పెరుమాళ్ళపాడు, ఆత్మకూరు మండలం అప్పారావుపాళెంలో పర్యటించారు. స్థానిక ఆర్డీవో బి.పావని పాల్గొన్నారు. ఈసందర్భంగా నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేలైన్ నిర్మాణానికి సంబంధించి పెన్నానది సమీపంలో భూసేకరణలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు సంబంధించి నష్టపరిహారానికై ఈప్రాంత రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఇక్కడి భూముల వివరాలను ఆర్డీవో పావనిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పెరుమాళ్ళపాడు వద్ద 24ఎకరాలు, అప్పారావుపాళెం వద్ద 54ఎకరాలు ఈ రైల్వేలైన్‌కు కేటాయించినట్లుగా ఆమె వివరించారు. రైల్వేలైన్ నిర్మితమవుతున్న ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఇక్కడి భూముల విలువ గురించి కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు. రైల్వేలైన్ నిర్మాణంలో భూములు కోల్పయే రైతులకు నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఆదిశగా చర్యలు చేపట్టేందుకు ప్రస్థుత స్థితిని పరిశీలించేందుకు తాను వచ్చానని కలెక్టర్ రైతులకు తెలిపారు. రైతులు తెలిపిన వివరాలు, ఇక్కడి భూస్థితిగురించి ప్రభుత్వానికి నివేదిస్తామని ఆనంద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు, చేజర్ల మండల తహశిల్దారులు, రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# 42వ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో 42 వ డివిజన్ లోని కోటమిట్ట ప్రాంతంలో ఖలీల్ అహ్మద్, హంజా హుస్సేనీ అతహార్‌తోపాటు నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ కరిముల్లా నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులతో మాట్లాడారు. అలానే 43వ డివిజన్ వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు అబ్దుల్ మస్తాన్ కార్యాలయాన్ని సందర్శించారు. ఇటీవల వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్న వైసిపి కార్యకర్తలతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా తనతోపాటు పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేని, వైసిపి నాయకులు అత్తహర్, షకీల్, పార్టీ సీనియర్ నాయకులు కోటీశ్వర్ రెడ్డి, శేషు, తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, దుత్తలూరు, కొండాపురం, చేజర్ల, మనుబోలు, కొడవలూరు, బుచ్చి, కోవూరులలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811, 9966 49 71 49

మాగోడు పట్టించుకోండి..

# గిరిజనుల ఆవేదన

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** విడవలూరు మండలంలోని వరిని పంచాయతీ పరిధిలో ఉన్న వీరారెడ్డి పాలెం ఎస్టీ కాలనీవాసులు తమ కాలనీలో సమస్యలు తీర్చాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. చిన్నపాటి వర్షానికి తమ కాలనీలో రోడ్లన్నీ బురద మయంగా మారి చిన్న పార్టీ గుంతలలో నీళ్లు చేరి చెరువులను తలపిస్తున్నాయని వాపోయారు. ముఖ్యంగా కాలనీలలో కొన్ని రోడ్లకు మాత్రమే సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయటంతో మిగిలిన రోడ్లు చిన్నపాటి వర్షానికి బురద మయంగా మారుతున్నాయని దీంతో స్థానికంగా నివాసం ఉంటున్నవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే సైడ్ కాలువ లేని కారణంగా రోడ్లపై నిలుచున్న నీరు ఎటు ప్రవహించలేక నిల్వ ఉండిపోతున్నాయని దీంతో ఆ నిల్వ నీటిలో విష సర్పాలు దోమలు చేరి స్థానికులు వ్యాధులు బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రత్యేక దృష్టి ఉంచి తమ కాలనీలో సిసి రోడ్లతో పాటు సైడ్ కాలువలు నిర్మించేందుకు చొరవ తీసుకోవాలని వారు కోరారు.

## శాప్ చైర్మన్ రవికుమార్ పర్యటన రేపు

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ (శాప్) చైర్మన్ ఎ.రవికుమార్ జిల్లాలో పర్యటించనున్నారు. శనివారం ఉదయం 11 గంటలకు నెల్లూరు రూరల్ మండలం మొగళ్లపాలెంలోని మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాన్ని శాప్ చైర్మన్ పరిశీలిస్తారు. అనంతరం నెల్లూరు నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియాన్ని సందర్శించి జిల్లా స్పోర్ట్ అథారిటీ కార్యాలయాన్ని పరిశీలించి ఉద్యోగులతో మాట్లాడతారు. అనంతరం తిరుపతికి బయలుదేరివెళతారు.

## పేదల పట్ల న్యాయబద్ధంగానే వ్యవహరిస్తాం

● మండల సర్వేయర్ అనురూప్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పేదల పట్ల న్యాయబద్ధంగానే పనిచేస్తామని మండలం భూమి కొలతల శాఖ సర్వేయర్ అనురూప్ అన్నారు. శుక్రవారం ఆయన రెవెన్యూ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించామని ఆయన పేర్కొన్నారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి అలాంటి అవకతవకలు లేకుండా చూస్తామని ఆయన తెలియజేశారు. పేదవాడికి ఏ మాత్రం కూడా అన్యాయం జరగకుండా చూసే బాధ్యత తీసుకుంటామని మండల సర్వేయర్ తెలిపారు. భూమి కొలతల శాఖ రికార్డు ఆధారంగానే పనిచేస్తామని మండల సర్వేయర్ ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు. ఎలాంటి సమస్య వచ్చినా బాధితులు నేరుగా కార్యాలయంలో సంప్రదించి సమస్యను తెలియజేసి రికార్డు పరంగా చెబితే కచ్చితంగా న్యాయం చేస్తామన్నారు.

## నవోదయలో ఖాళీ సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని మర్రిపాడు మండలం కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 9వ తరగతి, 11వ తరగతిలో ఏర్పడిన ఖాళీ సీట్లకు సంబంధించి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి పదో తరగతి విద్యను అభ్యసిస్తున్న వారే అర్హులన్నారు. ఈ కాళీ సీట్లకు సంబంధించి దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 30వ తేదీ వరకే గడువు ఉందని పేర్కొన్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా చేసుకోవచ్చునని తెలిపారు. 9వ తరగతికి విద్యార్థులు హెచ్‌టీటీపీఎస్:// సీబీఎస్ఈఐటీఎంఎస్. ఎన్ఐసీ.ఐఎన్/2024/ఎన్‌వీఎస్ఐఎక్స్ లింకును ఉపయోగించుకోవచ్చునన్నారు. అలాగే 11వ తరగతికి దరఖాస్తు చేసుకునే విద్యార్థులు హెచ్‌టీటీపీఎస్://సీబీఎస్ఈఐటీఎంఎస్. ఎన్ఐసీ. ఐఎన్/ ఎన్‌వీఎస్ఎక్స్ఐ-11/ లింకులో వెబ్‌సైట్ ద్వారా చేసుకోవచ్చని తెలిపారు.




వైసీపీ కార్యకర్తకు అండగా..

# సిటీ వైసీపీ ఇన్‌చార్జ్ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని 42వ డివిజన్‌లో విద్యుత్ షార్ట సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదానికి గురైన నివాసాన్ని వైసీపీ ఎమ్మెల్సీ, సిటీ ఇన్‌చార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం పరిశీలించి. కోట మిట్టలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగిన కారణంగా నష్టపోయిన నివాసాన్ని పరిశీలించి బాదితుడు ఫయాజ్‌కు వైసీపీ నుంచి కొంత సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి కష్టం వచ్చినా పేదలకు వైసీపీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేన్, వైసిపి నాయకులు జాహిద్, సీనియర్ నాయకులు అబ్దుల్ మస్తాన్, అత్తహర్, షకీల్, పార్టీ సీనియర్ నాయకులు కోటీశ్వర్ రెడ్డి, శేషు, తౌఫిక్‌తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.